క్లుప్తంగా

అప్రమత్తత అవసరం

• పోర్టు సీఈఓ జీజేరావు



మాట్లాడుతున్న పోర్టు సీఈఓ జీజేరావు

ముత్తుకూరు : వేసవి తరుణంలో అగ్నిప్రమాదాల పట్ల అప్రమత్తత అవసరమని అదానీ కృష్ణపట్నంపోర్టు సీఈఓ జీజేరావు అన్నారు. జాతీయ అగ్నిప్రమాద భద్రత వారోత్సవాలు శుక్రవారం పోర్టులో ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రమాదాల నివారణకు పోర్టు ఉద్యోగులు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా పోర్టు సీఈఓ మాట్లాడుతూ, ఫైర్ అండ్ సేఫ్టీకి పోర్టులో పెద్దపీట వేస్తున్నామన్నారు. పనితక్కువ జరిగినా ఫరవాలేదు కానీ, భద్రత విషయంలో రాజీ పడొద్దని సూచించారు. ఈనెల 20 వరకు ఉత్సవాలు జరుగుతాయన్నారు. సీఓఓ సంజయ్ కొత్త, పీఆర్ హెడ్ వేణుగోపాల్, ఫైర్అండ్ సేఫ్టీ హెడ్ రవీంద్రనాథ్, సెక్యూరిటీ హెడ్ వెంకటేష్ భాస్కరన్, గుడివాడ శ్రీకాంత్, మనోహర బాబు పాల్గొన్నారు.

అగ్నిమాపక సిబ్బంది సేవలు మరువలేనివి



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ తదితరులు

పొదలకూరు: అగ్నిమాపక సిబ్బంది సేవలు మరువలేనివని తహసీల్దార్ ఐఎస్ ప్రసాద్ పేర్కొన్నారు. అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా శుక్రవారం స్థానిక అగ్నిమాపక కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో తహసీల్దార్ పాల్గొని కరపత్రాలను ఆవిష్కరించారు. ముందుగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాలకులర్పించారు. వ్యాపారులు అగ్నిమాపక చట్టాలను తెలుసుకుని నిబంధనల ప్రకారం వ్యాపారాలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సై ఎస్కే కరిముల్లా, ఫైర్ ఆఫీసర్ విజయవరకుమార్, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం అగ్నిమాపక సిబ్బంది పట్టణంలో వాహనంతో ర్యాలీ నిర్వహించారు. అగ్నిప్రమాదాల నియంత్రణపై అవగాహన కల్పించారు. ఈ నెల 20వ తేదీ వరకు వారోత్సవాలు నిర్వహిస్తామన్నారు.

నిత్యావసరాల పంపిణీ



పొదలకూరు: పట్టణంలోని విఘ్నేశ్వరపురం కాలనీలో పేద ముస్లింలకు రంజాన్ మాసం సందర్భంగా స్థానిక ట్రీస్ సంస్థ ప్రతినిధులు చీరలు, నిత్యావసర సరుకులు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎస్కే అంజాద్ ప్రారంభించారు. సుమారు 50 మంది నిరుపేద మహిళలకు సరుకులు అందజేశారు. సంస్థ నిర్వాహకులు ఎస్కే నౌరాజ్, అహ్మద్, కోఆప్షన్ సభ్యుడు ఎస్కే దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

పోరాటం సాగిస్తాం



అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

ముత్తుకూరు: కేంద్రంలో ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న నరేంద్రమోదీని గద్దె దింపే వరకు పోరాటం సాగిస్తామని ఉభయ కమ్యూనిస్టు పార్టీల నాయకులు అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా ముత్తుకూరులో శుక్రవారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం ర్యాలీ నిర్వహించారు. మోదీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం 14 మంది బడా పారిశ్రామివేత్తల ప్రయోజనాలు పరిరక్షించేందుకు కృషి చేస్తోందన్నారు. పేదలు, కార్మికులు, వ్యవసాయ కూలీల ప్రయోజనాలను గాలికి వదిలేశారన్నారు. మోదీ సర్కారు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు గ్రామాల్లో పర్యటిస్తామన్నారు. సీపీఐ నాయకులు తుంగా ఏడుకొండలు, కొమారి నందయ్య, సీపీఎం నాయకులు గోగుల శ్రీనివాసులు, నక్కా రాధయ్య పాల్గొన్నారు.

'నా హృదయ తరంగాలు' పుస్తకావిష్కరణ

నెల్లూరు(బృందావనం): సమాజాన్ని చైతన్య పర్చేది సాహిత్యమని వైద్యురాలు సోమిరెడ్డి జయప్రద పేర్కొన్నారు. రచయిత్రి అరుణ కుమారి రాసిన నా హృదయ తరంగాలు పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని పురమందిర ప్రాంగణంలోని వర్ధమాన సమాజ మందిరంలో జిల్లా రచయితల సంఘ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఒంగోలు జిల్లా రచయితల సంఘ అధ్యక్షుడు శ్రీనివాసరావు, సంఘ అధ్యక్షుడు జయప్రకాష్, రత్నప్రసాద్, సూర్యప్రకాష్, శ్రీమన్నారాయణ, శశికళ, నజ్మా, భారతి, వెంకటేశ్వరరావు, అన్నపూర్ణ పాల్గొన్నారు.

అణగారిన వర్గాల ఆశాజ్యోతి అంబేడ్కర్

• రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి గోవర్ధన్‌రెడ్డి
• ఘనంగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలు



పొదలకూరు: బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి



కొడవలూరు: నార్తురాజుపాళెంలో అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి తదితరులు

పొదలకూరు: అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని, భారత రాజ్యాంగం ద్వారా అన్నివర్గాలకు న్యాయం చేశారని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా శుక్రవారం స్థానిక అంబేడ్కర్ భవన్ ప్రాంగణంలో ఆయన విగ్రహానికి మంత్రి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అంబేడ్కర్ దేశంలో ప్రతి వర్గానికి స్ఫూర్తిప్రదాత అన్నారు. అంబేడ్కర్‌ను స్ఫూర్తిగా తీసుకుని తాను సామాజిక భవనాల నిర్మాణానికి కృషి చేసినట్లు తెలిపారు. అనంతరం రత్నగిరి, విరువూరు గ్రామాల్లో అంబేడ్కర్ విగ్రహాలకు మంత్రి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ క్రిస్టియన్ మైనారిటీ విభాగం జిల్లా అధ్యక్షుడు లక్కు స్వరాజ్, ఎంపీటీసీ సభ్యులు జి.శ్రీనివాసులు, స్వర్ణ సుగుణ, జి.పెంచలయ్య, కె.చలపతి, వైస్ ఎంపీపీ వేణుంబాక చంద్రశేఖర్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ గోగిరెడ్డి గోపాల్‌రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు. స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు, ఉద్యోగులు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పట్టణంలోని అంబేడ్కర్ భవన్ వద్ద ఆయన విగ్రహానికి బీజేపీ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు.

నవ భారత నిర్మాత అంబేడ్కర్

బుచ్చిరెడ్డిపాళెం: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ నవ భారత నిర్మాత అని కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి కొనియాడారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా శుక్రవారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేడ్కర్ ఏ ఒక్క జాతికో, వర్గానికో చెందిన వ్యక్తి కాదని, ఆయన రచించిన భారత రాజ్యాంగం ఇతర దేశాలకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఆయనను నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే స్థానిక జొన్నవాడ సెంటర్‌లో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి బీజేపీ, సీపీఎం, వివిధ దళిత సంఘాల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక సీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంచిపెట్టారు. నగర పంచాయతీ, తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాలతోపాటు అన్ని సచివాలయాలు, మండలంలోని అన్ని గ్రామాల్లో అంబేడ్కర్ జయంత్రిని జరుపుకున్నారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి, తహసీల్దార్ సుధీర్‌కుమార్, దళిత సంఘ నాయకులు భీమతాటి వెంకటరమణయ్య, గంటా నరసింహులు, బట్టా విల్సన్, లాలం పెంచలయ్య, కౌన్సిలర్లు జయంతి, రహమత్, చీర్ల ప్రసాద్, ప్రవల్లిక పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయాలు సాకారం

కొడవలూరు: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాలను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సాకారం చేస్తున్నారని ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి తెలిపారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా శుక్రవారం మండలంలోని నార్తురాజుపాళెంలో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సచివాలయాలు, వలంటీర్ వ్యవస్థల ద్వారా గ్రామస్థాయి నుంచే పాలన అందిస్తూ అంబేడ్కర్ ఆశయాల సాధనకు కృషి చేస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు. సంక్షేమ పథకాలను కులమతాలకు అతీతంగా అమలు చేస్తూ అంబేడ్కర్ కలలు సాకారం చేస్తున్నారని కొనియాడారు. డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అంబేడ్కర్ కలలు కన్నారని, ఆ కలలు నిజం చేస్తూ మంత్రి పదవులు, నామినేటెడ్ పదవుల్లో బడుగు, బలహీన వర్గాలకు ముఖ్యమంత్రి పెద్దపీట వేశారని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే చేతులమీదుగా కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. కార్యక్రమంలో ఎంపీడీఓ పి.సుబ్రహ్మణ్యం, ఎంపీపీ గాలి జ్యోతి, సర్పంచ్‌లు బి.సుప్రియ, ఎస్.శ్రీనివాసులు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గంధం వెంకటశేషయ్య, సొసైటీ అధ్యక్షుడు డి.శివకుమార్, డీఎల్‌డీఏ డైరెక్టర్ ఎం.మల్లికార్జున, నాయకులు కె.శ్రీనివాసులురెడ్డి, బి.శ్రీనివాసులు పాల్గొన్నారు. అంబేడ్కర్ ఆశయాల సాధనకు సమైక్యంగా కృషి చేద్దామని జెడ్పీ సీఈఓ బి.చిరంజీవి అన్నారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా శుక్రవారం మండలంలోని గౌతమ్‌నగర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు నోట్‌పుస్తకాలు, వాటర్ బాటిల్స్, అట్టలు పంపిణీ చేశారు. రామన్నపాళెంలో అంబేడ్కర్ జయంతిని నిర్వహించారు.

వేగూరులో..

కోవూరు: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా శుక్రవారం మండలంలోని వేగూరులో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి జెడ్పీ సీఈఓ భూపతి చిరంజీవి ఆధ్వర్యంలో పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఇనమడుగులో మాల మహానాడు నాయకులు స్వర్ణ వెంకయ్య, బల్లి వెంకయ్య, వైఎస్సార్ సీపీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు పాలకీర్తి రవి తదితరులు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కోవూరు ఎస్సీకాలనీలో భీమతాటి శ్రీధర్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి నిర్వహించారు. అన్నదానం చేశారు. డీఏఏబీ చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, ఎంపీపీ పార్వతి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, సీఐ రామకృష్ణారెడ్డి, ఎస్సై వెంకటేశ్వర్లు, నాయకులు పాల్గొన్నారు. పడుగుపాడులో అంబేడ్కర్ విగ్రహానికి ఊరేగింపు నిర్వహించారు. అలాగే విడవలూరు మండలంలోని దండిగుంట తదితర గ్రామాల్లో అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ చిత్రపటానికి ఊరేగింపు నిర్వహించారు. దండిగుంట సర్పంచ్ సుప్రజ, వరిణి సర్పంచ్ మల్లికార్జున, ఎంపీటీసీ సభ్యులు భక్తవత్సలం తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్‌కు నివాళి

ఇందుకూరుపేట: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో ఆయన చిత్రపటాలకు, విగ్రహాలకు ప్రజలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలుచోట్ల అంబేడ్కర్ చిత్రపటానికి ఊరేగింపు నిర్వహించడంతోపాటు అన్నదానాలు చేశారు. రాముడుపాళెంలో రక్తదాన శిబిరం నిర్వహించగా సుమారు 50 మంది రక్తదానం చేశారు.

ఘనంగా వేడుకలు

ముత్తుకూరు: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలు మండలంలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ముత్తుకూరు బస్టాండ్ సెంటర్‌లో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. జెడ్పీ హైస్కూల్‌లో ఉపాధ్యాయులు, విద్యార్థులు అంబేడ్కర్‌కు నివాళులర్పించారు.

అంబేడ్కర్ ఆదర్శప్రాయులు

తోటపల్లిగూడూరు: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా శుక్రవారం స్థానిక ప్రభుత్వ కార్యాలయాలతోపాటు అన్ని పంచాయతీల్లో అధికారులు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఎంపీపీ ఉప్పల స్వర్ణలత ఆధ్వర్యంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళలర్పించారు. ఎంపీడీఓ హేమలత, జెడ్పీటీసీ సభ్యులు ఎంబేటి శేషమ్మ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీరన్ ఉప్పల శంకరయ్యగౌడ్, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు. ఇస్కపాళెంలో జయంతి వేడుకలు నిర్వహించారు. అనంతరం మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఐఎం జిల్లా ఇన్‌చార్జి చింతల రమేష్‌నాయుడు, జెడ్పీటీసీ సభ్యుడు ఆర్.శీనయ్య, ఇ.బాలకృష్ణ, చైతన్యకుమార్ తదితరులు పాల్గొన్నారు. వరిగొండ ఎస్సీకాలనీలో పేదలకు అన్నదానం చేశారు.

అంబేడ్కర్ కృషిని మరువలేం

వెంకటాచలం: బడుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి అంబేడ్కర్ చేసిన కృషిని మరువలేమని తహసీల్దార్ కృష్ణ పేర్కొన్నారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా శుక్రవారం మండలంలోని కంటేపల్లి ఎస్సీకాలనీలో అంబేడ్కర్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా సంయుక్త కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు, టి.కిరణ్‌కుమార్, ఎంపీటీసీ సభ్యుడు కె.చిన అంకయ్య తదితరులు పాల్గొన్నారు. గొలగమూడిలోని మహాత్మా జ్యోతిరావు పూలే వెనుకబడిన తరగతుల బాలికల వసతి గృహంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ప్రిన్సిపల్ కొండల్‌రావు, ఉపాధ్యాయినులు అంబేడ్కర్‌కు నివాళులర్పించారు.

రక్తదాన శిబిరం

పూడిపర్తి గ్రామంలో రక్తదాన శిబిరం నిర్వహించి అన్నదానం చేశారు. ఎస్‌డీసీసీబీ డైరెక్టర్ డక్కిలి రమణయ్య, కుంభాల నాగేంద్ర, నక్కా శ్రీనివాసులు, అజ్జాం శ్రీనివాసులు, కావలి వెంకటరమణయ్య, అంబేడ్కర్ సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు. చెముడుగుంటలో రక్తదాన శిబిరం నిర్వహించారు కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కుంచె రమేష్‌యాదవ్, దుంపల మన్మథకుమార్ పాల్గొన్నారు.

మండల పరిషత్ కార్యాలయంలో..

మనుబోలు: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గుండాల వజ్రమ్మ, అధికారులు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళుర్పించారు. మనుబోలు ఎస్సీకాలనీలో, కాగితాలపూరులో అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు.



కోవూరు: వేగూరులో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న జెడ్పీ సీఈఓ తదితరులు



ముత్తుకూరు హైస్కూల్‌లో..



బుచ్చిరెడ్డిపాళెం: జొన్నవాడ ఎస్సీకాలనీలో..



కొడవలూరు: గౌతమ్‌నగర్‌లో..



బుచ్చిరెడ్డిపాళెం: వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ..



వెంకటాచలం: చెముడుగుంటలో రక్తదాన శిబిరం



కోవూరులో అన్నదానం చేస్తున్న డీఏఏబీ చైర్మన్ తదితరులు



ఇందుకూరుపేట: రాముడుపాళెంలో రక్తదానం చేస్తున్న యువత



తోటపల్లిగూడూరు: మండల పరిషత్ కార్యాలయంలో..



మనుబోలు: మండల పరిషత్ కార్యాలయంలో..

గ్రామాల్లో సమస్యలకు శాశ్వత పరిష్కారం

• మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి



చెన్నారెడ్డిపల్లిలో అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

పొదలకూరు: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామాల్లో సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తోందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. మండలంలోని సూరాయపాళెం, చెన్నారెడ్డిపల్లి గ్రామాల్లో శుక్రవారం రాత్రి 'గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంత్రి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో సూరాయపాళెం ఎస్టీకాలనీకి వస్తే సమస్యలు చెబుతూనే ఉండేవారని, ఇప్పుడు ఆ పరిస్థితి కనిపించడం లేదన్నారు.

ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు

సూరాయపాళెంలో రూ.1.15 కోట్లతో నిర్మించిన సిమెంటు రోడ్లు, సైడ్‌డ్రెయిన్లు, చెన్నారెడ్డిపల్లిలో రూ.88 లక్షలతో నిర్మించిన సిమెంటు రోడ్లు, రూ.50 లక్షలతో నిర్మించిన సైడ్ డ్రెయిన్లను మంత్రి కాకాణి ప్రారంభించారు. ఇదే గ్రామంలో రూ.10 లక్షలతో సిమెంటు రోడ్లు, రూ.5 లక్షలతో సైడ్ డ్రెయిన్ల నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ జి.గోపాల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ వి.చంద్రశేఖర్‌రెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ బి.సురేష్‌కుమార్‌రెడ్డి, డి.రమణారెడ్డి, ఎం.మల్లారెడ్డి, సర్పంచ్ వెంకయ్య, మాజీ ఎంపీపీ నోటి మాలకొండారెడ్డి, పి.రమణారెడ్డి, చెన్నారెడ్డిపల్లి సర్పంచ్ వి.భాగ్యలక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు నోటి సుబ్బరత్నమ్మ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

• కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి



విజయశ్రీకి బాండ్ అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి

కోవూరు(విడవలూరు): ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి అన్నారు. విడవలూరులో శుక్రవారం నిర్వహించిన 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. సంక్షేమ పథకాల బుక్‌లెట్‌లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వలంటీర్ల వ్యవస్థ ద్వారా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను ప్రజల ముంగిటకే చేరుస్తున్నారని తెలిపారు. జగనన్న పాలనలో ఏ గ్రామానికి వెళ్లినా గ్రామ సచివాలయాలు, వైఎస్సార్ క్లినిక్, రైతుభరోసా కేంద్రాలు దర్శనమిస్తున్నాయని తెలిపారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

రాష్ట్ర ప్రభుత్వం మహిళలు ఆర్థికంగా ఎదిగేలా సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, ఇందు కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ఇటీవల వైఎస్సార్ ఆసరా మూడో విడత కింద పొదుపు మహిళలకు రూ.7.22 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. విడవలూరులో పొదుపు సంఘాల సభ్యులు 5 మందికి స్త్రీనిధి రుణంగా రూ.2.50 లక్షలు ఎమ్మెల్యే చేతులమీదుగా పంపిణీ చేశారు. అలాగే పుట్టుకతోనే అంధురాలైన దాసరి విజయశ్రీకి ఎస్.ఎస్.ఆర్ ట్రస్ట్ ద్వారా రూ.25 వేలు, మరో మానసిక దివ్యాంగురాలు శివరోహితకు రూ.25 వేలు, దాసరి వెంకటహేమంత్‌కు రూ.20 వేలు ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల గౌరవాధ్యక్షుడు కాటంరెడ్డి నవీన్‌కుమార్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ పూండ్ల అచ్యుత్‌రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, బుచ్చింగారి తిరుపతి, ఆవుల వాసు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నేడు గొలగమూడిలో 'గడప గడపకు..'

వెంకటాచలం: రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం మండలంలోని గొలగమూడిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తారని వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి కోడూరు ప్రదీప్‌కుమార్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. సాయంత్రం 4 గంటలకు నిర్వహించే ఈ కార్యక్రమంలో మంత్రి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తారని తెలిపారు. ఆదివారం కూడా గొలగమూడిలో ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు.

'ఫిష్ ఆంధ్ర'తో మత్స్యకారులకు ఉపయోగం

కోవూరు(విడవలూరు): ఫిష్ ఆంధ్ర అవుట్‌లెట్ ద్వారా మత్స్యకారులకు ఎంతో ఉపయోగమని ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని అన్నారెడ్డిపాళెం గ్రామంలో శుక్రవారం ఫిష్ ఆంధ్ర మినీ అవుట్‌లెట్‌ను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఎఫ్‌డీఓ సురేష్‌బాబు, దివ్యతేజ, మల్లేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అన్నివర్గాలకు సంక్షేమ పథకాలు



ఇందుకూరుపేట: జగనన్న ప్రభుత్వంలో అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మావులూరు శ్రీనివాసులురెడ్డి అన్నారు. మండలంలోని కొమరిక గ్రామంలో శుక్రవారం 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమం నిర్వహించారు. ప్రజల అనుమతితో గోడలకు, సెల్‌ఫోన్‌లకు స్టిక్కర్లు అంటించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు గూడూరు ప్రభాకర్‌రెడ్డి, శివకుమార్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు చెన్నారెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహా కుంభాభిషేకానికి తరలిరండి



మహా కుంభాభిషేక వేడుకల ఆహ్వాన పత్రికను ఆవిష్కరిస్తున్న దృశ్యం

• టీటీడీ బోర్డు సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

బుచ్చిరెడ్డిపాళెం: మండలంలోని జొన్నవాడలో వెలసిన శ్రీమల్లికార్జునస్వామి సమేత కామాక్షితాయి అమ్మవారి ఆలయంలో ఈ నెల 27 నుంచి మే 3వ తేదీ వరకు జరిగే మహాకుంభాభిషేక వేడుకలకు భక్తులు తరలిరావాలని టీటీడీ బోర్డు సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కోరారు. ఈ మేరకు జొన్నవాడ ఆలయంలో మహా కుంబాభిషేక వేడుకల ఆహ్వాన పత్రికను రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డితో కలిసి ఆమె ఆవిష్కరించారు. తొలుత ఆలయ మర్యాదలతో అర్చకులు వారికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ కుంభాభిషేక వేడుకలకు రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి–ప్రశాంతిరెడ్డి, హైదరాబాద్‌కు చెందిన కొలన్ రాజారెడ్డి–పూజిత దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరిస్తారని తెలిపారు. ఈ వేడుకలను నిర్వహించేందుకు కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి చొరవ తీసుకోవడం ఆనందంగా ఉందన్నారు. వేడుకల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ పాలకమండలి ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి మాట్లాడుతూ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి – ప్రశాంతిరెడ్డి దంపతులు జిల్లావ్యాప్తంగా దాదాపు 100 ఆర్ఓ వాటర్ ప్లాంట్‌లను ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీరుస్తున్నారని, దానం చేసే విషయంలో వారు ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. అనంతరం గణపతి, సుబ్రహ్మణ్యంస్వామి, మల్లికార్జునస్వామి, కామాక్షితాయి అమ్మవార్లను వేమిరెడ్డి దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పుట్టా సుబ్రహ్మణ్యంనాయుడు, డీసీఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు, బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయతీ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, వవ్వేరు బ్యాంక్ చైర్మన్ యర్రంరెడ్డి స్వర్ణ, ఈఓ వెంకటసుబ్బయ్య, ఆలయ పాలకమండలి సభ్యులు రాఘురామయ్య, శివకుమార్, పద్మ, కామేశ్వరమ్మ, విలమ, సుప్రజ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చెర్లో సతీష్‌రెడ్డి, నాయకులు యర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి, మోర్ల మురళి, కోడూరు మధుసూదన్‌రెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

సంగమేశ్వరాలయాన్ని పునర్నిర్మిస్తాం

• మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి



మాట్లాడుతున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

మనుబోలు: పురాతన సంగమేశ్వరాలయాన్ని పునర్నిర్మిస్తామని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. శివపార్వతుల కల్యాణం సందర్భంగా మండలంలోని బద్దెవోలు క్రాస్‌రోడ్డులో ఉన్న సంగమేశ్వరాలయాన్ని సందర్శించిన మంత్రి విలేకరులతో మాట్లాడారు. భగవంతుడి అనుగ్రహంతో పురాతన పుణ్యక్షేత్రమైన సంగమేశ్వరాలయాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఆగమశాస్త్ర పండితులు, భక్తుల అభిప్రాయాల మేరకు ఆలయ వైభవం చెక్కు చెదరకుండా పునర్నిర్మాణం చేస్తామని తెలిపారు. ఆయన వెంట ఎంపీపీ వజ్రమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు బి.హరగోపాల్‌రెడ్డి, బి.మధుసూదన్‌రెడ్డి, కె.చంద్రశేఖర్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, ఎస్.కిరణ్‌రెడ్డి, ఎం.సాయిమోహన్‌రెడ్డి, ఎం.సుధీర్‌రెడ్డి, డి.భాస్కర్‌గౌడ్, ఎం.రవీందర్‌రెడ్డి, మహేంద్రవర్మ, తులసీరాం ఉన్నారు.